చేపల వేటకు వెళ్లి ఒకరి మృత్యువాత

సాంబయ్య

ఖానాపురం, డిసెంబర్ 21: చేపల వేటకు వెళ్లిన ఒకరు మృతి చెందిన ఘటన పెద్దమ్మగడ్డ శివారులో శనివారం జరిగింది. ఎస్సై రఘుపతి కథనం ప్రకారం.. పెద్దమ్మగడ్డకు చెందిన వల్లెపు సాంబయ్య(58) శుక్రవారం రాత్రి వరకు ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లభించలేదు. సాంబయ్యకు చేపల వేటకు వెళ్లే అలవాటు ఉండడంతో వారు శనివారం ఉదయం వ్యవసాయ బావుల్లో వెతుకుతుండగా.. గ్రామ శివారులోని ఓ బావిలో శవమై తేలాడు. పోలీసులకు సమాచారం అందించగా వారు వచ్చి మృతదేహాన్ని బయటకు తీశారు. సాంబయ్య కాళ్లకు వల చుట్టుకుంది. అంతే కాకుండా వ్యవసాయ బావిలో మృతి చెంది ఉన్న మొసలిని సైతం బయటకు తీశారు. అయితే, సాంబయ్య బావిలోకి వల విసిరే క్రమంలో జారి పడ్డాడా లేదా ముసలి దాడిలో మృతి చెందాడా అనే విషయం తెలియాల్సి ఉంది. మృతుడి భార్య లచ్చమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉద్యమకారుడి కుటుంబానికి ఆర్థిక సాయం

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

నర్సంపేట, డిసెంబర్ 21: మండలంలోని గురిజాలకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ గ్రామ మాజీ అధ్యక్షుడు నామాల సదానందం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పంపిన రూ.10 వేల ఆర్థిక సాయాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ చేతుల మీదుగా అందించారు. శుక్రవారం రాత్రి మృతుడి కుటుంబాన్ని బీఆర్ఎస్ గ్రామ నాయకులు పరామర్శించి గ్రామాధ్యక్షుడు చిన్న పెల్లి నర్సింగం ఆధ్వర్యంలో రూ. 10 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు బండారి శ్రీలత-రమేశ్, గడ్డం కొమురయ్య, పార్టీ మండల ఉపాధ్యక్షుడు అల్లి రవి, మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు బండారి చిన్నవెంకటేశ్వర్లు, గౌడ సంఘం అధ్యక్షుడు మంచిక దేవేందర్, నాయకులు అన్న రాజమల్లు, పోటు రాయపురెడ్డి, గొడిశాల అశోక్, పత్రి కుమారస్వామి, ప్రకాశ్, ఎల్లయ్య, హరీశ్, అశోక్, ప్రవీణ్, రాజు, కిరణ్, రవి, భాస్కర్, చందర్ పాల్గొన్నారు. ఇదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ గుగులోత్ ఎల్లయ్య బాధిత కుటుంబానికి రూ. 2 వేలు అందించారు.

విద్యా వైజ్ఞానిక సభలను జయప్రదం చేయాలి

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

రాయపర్తి/మట్టెవాడ, డిసెంబర్ 21: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సారథ్యంలో ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు నల్లగొండలో నిర్వహించనున్న సంఘం 6వ మహాసభలు, రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని మండల అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. శనివారం కొత్తూరు జడ్పీహెచ్ఎస్‌లో మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంఈవో నోముల రంగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే, మహాసభల వాల్ పోస్టర్లను ఖిలావరంగల్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్సీ భవనం వద్ద వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో జి.అశోక్, సంఘం జిల్లా కార్యదర్శి నామోజు శ్రీనివాస్, పి.కుమారస్వామి, వరంగల్, ఖిల్లా వరంగల్ మండలాల అధ్యక్షులు డి.రవీందర్, రామరాజు, మండల ప్రధాన కార్యదర్శులు బి.శ్రీనివాస్, వి.నరసింహారావు, కార్యదర్శి హరి ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కాశీబుగ్గ, డిసెంబర్ 21: వరంగల్ లేబర్‌కాలనీలోని తెలంగాణ జంక్షన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుల కథనం ప్రకారం.. హనుమకొండలోని హనుమాన్‌నగర్‌కు చెందిన ఓర్సు సంగీత, ఓర్సు కోమల బైక్‌పై నర్సంపేట నుంచి వరంగల్‌కు వస్తున్నారు. ఈక్రమంలో తెలంగాణ జంక్షన్ వద్ద వెనుకాలే వస్తున్న హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన లారీ ఢీకొట్టింది. దీంతో సంగీత కాలు నుజ్జు నుజ్జు కాగా, తలకు బలమైన గాయాలయ్యాయి. కోమలకు కాళ్లు, చేతులు, తలకు గాయాలయ్యాయి. వారిని ఎంజీఎం దవాఖానకు తరలించారు. మిల్స్‌కాలనీ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

PLOTS FOR SALE
★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్లక్షిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623

RENT
★3 Floors building for Rent, Each Floor has 3600sft. Ground Floor for Parking Place available, Opp: ASM Degree & PG Womens College, Fort Road, Warangal. M: 9849987808/8309884828
NTW-17386

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఘనంగా గణిత దినోత్సవం

- పాఠశాలల్లో శ్రీనివాస రామానుజన్‌కు నివాళి
- ఆయన సేవలను కొనియాడిన టీచర్లు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని శనివారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. గీసుగొండ మండలంలోని గంగదేవిపల్లి జడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం రజాక్ మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో గణితం ముఖ్యమైందన్నారు. గణితం లేని జీవితాన్ని ఉహించుకోలేమని చెప్పారు. విద్యార్థులు గణితంపై ఇష్టం పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసాచారి, వెంకటేశ్వర్లు, స్వరూపారాణి, రతన్‌సింగ్, కుమారస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే, వరంగల్ దేశాయిపేట రోడ్డులోని ఒయాసిస్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి కేయూ గణిత ప్రొఫెసర్ డాక్టర్ ఎల్‌పీ రాజ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు విద్యాభ్యాసం కొనసాగించాలని సూచించారు. చెన్నారావుపేటలోని సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఖానాపురం మండలంలోని బుధరావుపేటలోని బ్రిలియంట్ గ్రామర్ స్కూల్‌లో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు నిర్వహించారు. పర్వతగిరిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో గణిత ఆకృతులను ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ అపర్ణ, అధ్యాపకులు పరిశీలించి విద్యార్థులను అభినందించారు. రాయపర్తిలోని శ్రీలహరి పబ్లిక్ స్కూల్‌లో కరస్పాండెంట్ రవి చంద్ర ఆధ్వర్యంలో రామానుజన్ జయంతి నిర్వహించారు. వరంగల్ శివనగర్‌లోని ఏకశిలా డీజీ స్కూల్‌లో రామానుజన్ చిత్రపటానికి డైరెక్టర్ కొండల్‌రెడ్డి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. నెక్కొండ మండలంలోని అప్పల్‌రావుపేట జడ్పీహెచ్ఎస్‌లో గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణితం వల్ల కలిగే ఉపాయోగాలను హెచ్ఎం రవీందర్ వివరించారు.

గీసుగొండ: గంగదేవిపల్లి జడ్పీహెచ్ఎస్‌లో రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

పర్వతగిరి: ప్రదర్శనను తిలకిస్తున్న ప్రిన్సిపాల్ అపర్ణ

ముగ్దుంపురంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సంధ్యారాణి

సకాలంలో ధాన్యం డబ్బులు అందించాలి

అదనపు కలెక్టర్ సంధ్యారాణి

నర్సంపేట, డిసెంబర్ 21: ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా చూడాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. మండలంలోని ముగ్దుంపురంలో చెన్నారావుపేట పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు తెలుసుకొని నిర్వాహకులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్ రాజేశ్, ఏఈవో మెండు అశోక్, పీఏసీఎస్ సీఈవో చిట్టె రవి, డీటీ మధుసూదన్, సివిల్ సప్లయ్ అధికారులు పాల్గొన్నారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

నర్సంపేట/ఖానాపురం/నల్లబెల్లి, డిసెంబర్ 21: నర్సంపేట పట్టణంలోని సిటిజన్స్ క్లబ్‌లో ప్రభుత్వం తరపున శనివారం ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా బీసీ సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, జిల్లా మైనార్టీల సంక్షేమ అధికారి రమేశ్, తహసీల్దార్ రాజేశ్ తదితరులు పాల్గొన్నారు. ఖానాపురంలోని గుడ్‌న్యూస్ బాప్టిస్ట్ చర్చిలో జరిగిన వేడుకల్లో నర్సంపేట ఏఎంసీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, జగన్మోహన్‌రెడ్డి, ఆర్ఐలు సత్యనారాయణ, స్వామి, ఏఎస్ఐ సుగుణ, పాస్టర్లు పాల్గొన్నారు. అలాగే, నల్లబెల్లిలోని జీసస్ గాస్పల్ బాప్టిస్ట్ చర్చిలో జరిగిన వేడుకల్లో తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీడీవో నర్సింహమూర్తి, పాస్టర్లు రెవరెండ్ ఆర్.మత్తయ్య, రూబెన్, మహేందర్, ఆహరో, సామ్సంగ్, సాల్మాన్, సురేశ్‌పాల్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ముచ్చింపుల జీపీ ట్రాక్టర్‌లో ఉన్న ధాన్యం బస్తాలు

జీపీ ట్రాక్టర్.. ప్రైవేట్ పనులకు వినియోగం

నల్లబెల్లి, డిసెంబర్ 21: గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు అందించిన ట్రాక్టర్లను నేడు కాంగ్రెస్ పాలనలో ప్రైవేట్ పనులకు వినియోగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. శనివారం మండలంలోని ముచ్చింపులలో జీపీ ట్రాక్టర్‌ను అదే గ్రామానికి చెందిన ఓ రైతు తన ధాన్యం బస్తాలను వేసుకొని శనిగరంలోని భార్గవి రైస్ మిల్లుకు తరలించాడని గ్రామస్తులు తెలిపారు. పంచాయతీల పాలన ముగిసి ప్రస్తుతం అధికారుల పాలన కొనసాగుతున్నది. గ్రామాల పరిశుభ్రత, చెట్లకు నీళ్లు పట్టేందుకు ఉపయోగించాల్సిన ట్రాక్టర్లను అధికారులు పట్టించుకోకపోవడంతో ఇలా ఇష్టారాజ్యంగా వినియోగిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాల్లో పారిశుధ్య పనులు చేసే వారే కరువయ్యారని వాపోతున్నారు.

మూతపడిన ఎమ్మార్సీ కార్యాలయం!

తాళం వేసి ఉన్న ఎమ్మార్సీ కార్యాలయం

ఖానాపురం, డిసెంబర్ 21: రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ 15 రోజులుగా సమగ్ర శిక్షా ఉద్యోగులు నిరవధిక సమ్మె చేస్తున్నారు. దీంతో మండలకేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం మూతపడింది. అదేవిధంగా కేజీబీవీల్లో బోధన కుంటుపడింది. అయినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రావడం లేదని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించాలని ఎస్ఎస్ఏ ఉద్యోగులు రాజేందర్, రమేశ్, భాస్కర్, రజిని కోరారు.

కాంగ్రెస్ నాయకుడిపై కేసు నమోదు

కాశీబుగ్గ, డిసెంబర్ 21: వరంగల్ 14వ డివిజన్ బాలాజీనగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, రౌడీషీటర్ పత్తి కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు ఎనుమాముల సీఐ ఆలె రాఘవేందర్ తెలిపారు. పత్తి కుమార్ శుక్రవారం రాత్రి సుందరయ్యనగర్‌కు చెందిన గుండేటి రాజ్‌కుమార్ బైక్‌పై ఎన్టీఆర్‌నగర్‌కు వెళ్లాడు. ఈ క్రమంలో రాజ్‌కుమార్ బైక్ అడ్డుగా పెట్టాడని పత్తి కుమార్ తిట్టడంతోపాటు దాడి చేశాడు. శనివారం రాజ్‌కుమార్ ఫిర్యాదు మేరకు పత్తి కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఇద్దరిపై కేసు నమోదు

గిర్మాజీపేట, డిసెంబర్ 21: గంజాయి తాగుతున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఇంతెజార్‌గంజ్ సీఐ ఎంఏ షుకూర్ తెలిపారు. దేశాయిపేటకు చెందిన కోరె రనిత్‌కుమార్‌తోపాటు మరో బాలుడు రెండు రోజుల క్రితం రైల్వేస్టేషన్ వద్ద గుర్తుతెలియని వ్యక్తుల వద్ద 150 గ్రాములు ఎండు గంజాయిని కొనుగోలు చేశారు. శుక్రవారం రాత్రి వారు సీకేఎం కళాశాల ప్రాంతంలో గంజాయి తాగుతుండగా, పెట్రోలింగ్‌లో ఉన్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారించి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

అన్నదానానికి 'పరుపాటి' ఆర్థిక సాయం

రాయపర్తి, డిసెంబర్ 21: మైలారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, శ్రీరాజరాజేశ్వరి ఫార్యూచ్ఞన్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత శనివారం మండలంలోని రావులతండాలో జరిగిన అన్నదానం కార్యక్రమానికి ఆర్థిక సాయం అందజేశారు. గ్రామంలో అయ్యప్ప భక్తమండలి సారథ్యంలో నిర్వహించిన అన్నదానికి రూ. 15 వేల ఆర్థిక సాయాన్ని తన ప్రతినిధులు గాదె రవీందర్‌రెడ్డి, మహ్మద్ యూసూఫ్, గజవెల్లి ప్రసాద్ పంపించారు. కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు నేతావత్ శ్రీధర్, మన్సూర్, దస్రూ, జాటోత్ అనిల్‌కుమార్, యాదయ్య, భద్రూ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు చిక్కిన నిందితులు

- హత్య కేసును ఛేదించిన మిల్స్‌కాలనీ పోలీసులు
- ఏసీపీ నందిరాం వెల్లడి

వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ నందిరాంనాయక్

ఖిలావరంగల్, డిసెంబర్ 21: బీహార్‌కు చెందిన వ్యక్తి హత్య కేసును ఎట్టకేలకు పోలీసులు ఛేదించారు. ఈ మేరకు శనివారం మిల్స్ కాలనీ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్ వివరాలు వెల్లడించారు. బీహార్‌కు చెందిన ముని దిల్‌కుష్‌కుమార్(16), ముని దూలర్ చంద్రకుమార్ అన్నదమ్ములు. వీరు కరీమాబాద్ ఎస్ఆర్ఆర్‌తోటలోని ఓ అద్దె ఇంట్లో ఉంటూ తాపీమేస్త్రీ పని చేస్తున్నారు. అదే ప్రాంతానికి చెందిన తాపీమేస్త్రీ బానోత్ నగేశ్(27) తన భార్యతో దూలర్ చంద్రకుమార్ అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని ఇటీవల ఓ బార్ వద్ద మందలించాడు. అప్పటి నుంచి ఇద్దరి మధ్య వైషమ్యాలు పెరిగాయి. చంద్రకుమార్‌పై అనుమానంతో ఎలాగైనా అన్నదమ్ములను చంపాలనే ఉద్దేశంతో నగేశ్ ఒక ఇనుప రాడ్‌ను కొనుగోలు చేశాడు. ఈ నెల 17న తన బావమరుదులైన అజ్మీరా అశోక్(20), తేజావత్ శ్రీనివాస్(21)తో కలిసి వరంగల్‌లోని ఓ బార్ వద్దకు వెళ్లారు. అక్కడే ఉన్న దూలర్ చంద్రకుమార్‌పై దాడి చేయబోగా తప్పించుకొని పారిపోయాడు. వెంటనే ఆ ముగ్గురు కలిసి అన్నదమ్ములు అద్దెకు ఉంటున్న ఇంటికి చేరుకున్నారు. ఈ క్రమంలో గాడనిద్రలో ఉన్న దిల్‌కుష్‌కుమార్‌పై విచక్షణా రహితంగా దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో నిందితులు పారిపోయారు. మృతుడి అన్న చంద్రకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం గాలించి శనివారం ముగ్గురిని పట్టుకున్నారు. అనంతరం వారిని రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ వెల్లడించారు. సమావేశంలో సీఐ జూపల్లి వెంకటరత్నం, ఎస్సై సురేశ్ పాల్గొన్నారు.

స్కూళ్లలో వంటకాలు, చిరుధాన్యాల ప్రదర్శన

పోచమ్మమైదాన్: మాసూం అలీ స్కూల్‌లో వంటకాలు, పండ్లు, చిరుధాన్యాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

పోచమ్మమైదాన్/ఖానాపురం/చెన్నారావుపేట/రాయపర్తి, డిసెంబర్ 21: వరంగల్ ఎల్‌బీ నగర్‌లోని ప్రభుత్వ మాసూం అలీ ఉన్నత పాఠశాలలో హెడ్‌మాస్టర్ బీవీఎన్ స్వామి ఆధ్వర్యంలో శనివారం పేరెంట్స్-టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తీసుకొచ్చిన తెలంగాణ వంటకాలు, పండ్లు, డ్రై ఫ్రూట్స్, చిరుధాన్యాలను తల్లిదండ్రుల సమక్షంలో ప్రదర్శించారు. ఆరోగ్యానికి ఉపయోగపడే ఆకుకూరలు, చిరుధాన్యాలు, ప్రోటిన్స్, కార్బోహైడ్రేట్స్, ఫైబర్ పదార్థాలపై ఉపాధ్యాయులు వివరించారు. పిల్లలు జంక్ ఫుడ్ తినొద్దని సూచించారు. అలాగే, ఎల్‌బీనగర్‌లోని ప్రభుత్వ చార్‌బౌలి పాఠశాలలో ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. అలాగే, ఖానాపురం మండలంలోని అశోక్‌నగర్ జడ్పీహెచ్ఎస్‌లో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థుల ఎదుగుదలకు పోషకాలతో కూడిన ఆహారం అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారంపై జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి సుభాష్ వివరించారు. రాయపర్తి జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం గారె కృష్ణమూర్తి అధ్యక్షతన పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ ప్రతినిధులు బిల్ల సుభాష్‌రెడ్డి, రావుల అనిల్‌కుమార్, అల్లాడి సతీష్‌కుమార్ అందించిన ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలను 45 మంది పదో తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. అదేవిధంగా మండలకేంద్రానికి చెందిన వ్యాపారవేత్త, లయన్ అల్లాడి సతీశ్‌కుమార్ తన తండ్రి చంద్రమౌళి జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్రథమ చికిత్స కిట్ అందించారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చాలి

- కలెక్టర్ సత్యశారద
- ముగిసిన సీఎం కప్ జిల్లాస్థాయి పోటీలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కలెక్టర్

కాశీబుగ్గ, డిసెంబర్ 21: సీఎం కప్-2024 రాష్ట్రస్థాయి పోటీల్లో క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు తీసుకురావాలని కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. కాశీబుగ్గలోని ఓసిటీ స్టేడియంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రీడా పోటీలు శనివారం ముగిశాయి. ఆమె ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27న రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలను వరంగల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి సత్యవాణి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ కైలాస్‌యాదవ్, జిల్లా అధ్యక్షుడు వెంకటరణ, కార్యదర్శి ధనరాజ్, పీడీలు, పీఈటీలు, కోచ్‌లు పాల్గొన్నారు. అలాగే, సీఎం కప్ రాష్ట్రస్థాయి చదరంగ పోటీలకు బాలికల విభాగంలో రీతూశ్రీ, పెద్దాడ యోగిత, బాలుర విభాగంలో బొల్లం సాయిజోషిత్, చరణ్‌రాజ్ ఎంపికయ్యారు. జనవరి 1, 2న హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించనున్నట్లు కోచ్ కన్నయ్య తెలిపారు.

'ఉద్యమకారులను విస్మరించిన కాంగ్రెస్'

మాట్లాడుతున్న పంజాల వెంకట్‌గౌడ్

నర్సంపేట, డిసెంబర్ 21: తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పంజాల వెంకట్‌గౌడ్ అన్నారు. శనివారం పట్టణంలో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం సాధించిందని సంబురాలు చేసుకుంటుందని ప్రశ్నించారు. విగ్రహాల పునర్నిర్మాణం పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుస్తోందని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పని చేసిన వేలాది మంది ఉద్యమకారుల పరిస్థితి దయనీయంగా ఉందని, జార్ఖాండ్ తరహాలో ఉద్యమకారులకు నెలకు రూ. 25 వేల పింఛన్, 250 ఇంటి స్థలం ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దికాయల రాంబాబు, భూపతి లక్ష్మీనారాయణ, సంగెం మహేందర్, కొర్ర గవర్‌సింగ్, జన్ను రవి, శ్రీను, రాంబాబు పాల్గొన్నారు.

కళాశాలలో మధ్యాహ్న భోజనానికి పూర్వ విద్యార్థుల సహకారం

నర్సంపేట, డిసెంబర్ 21: ద్వారకపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో-ఎడ్) విద్యార్థులకు ఇదే కళాశాల పూర్వ విద్యార్థులు మధ్యాహ్న భోజనానికి నిత్యావసర సరుకులు అందించారు. కళాశాల 1984-86 బ్యాచ్ ఇంటర్ విద్యార్థులు, జడ్పీఎస్ఎస్(బాలుర) 1983-84 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు సంయుక్తంగా శనివారం రూ. 57 వేలు అందించారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన బీఆర్ఎస్ నేత


ఎమ్మెల్సీ కవితతో కేతిరి రాజశేఖర్

కాశీబుగ్గ, డిసెంబర్ 21: తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను శనివారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఎరుకల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు కేతిరి రాజశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, ఎరుకల సామాజిక వర్గం స్థితిగతులను ఆమెకు వివరించారు. ఆయన వెంట ఆదివాసి ఎరుకల సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మానుపాటి రమేశ్ ఉన్నారు.

పనికిమాలిన మాటలు మానుకోవాలి

వన్నాల వెంకటరమణపై బీఆర్ఎస్ నేత యశోద ఫైర్

గిర్మాజీపేట, డిసెంబర్ 21: 'అజాంజాహి మిల్లు 1993-94వ సంవత్సరంలోనే రికార్డులో మ్యుటేషన్ అయింది. ఆ ఏడాదే మిల్లు స్థలం మార్పిడి అయింది. వెళ్లి చూస్కో. కనీస అవగాహన లేకుండా పనికిమాలిన మాటలు మానుకోవాలి' అని వన్నాల వెంకటరమణను బీఆర్ఎస్ మహిళా నాయకురాలు సింగిరెడ్డి యశోద హెచ్చరించారు. శనివారం ఆమె మాట్లాడుతూ 1993లో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మేయర్ స్థానంలో ఉన్నారా ?, 1994లో నరేందర్ ఎమ్మెల్యేగా ఉన్నారా ? అని ప్రశ్నించారు. మరి ఆ సమయంలో మిల్లు స్థలాన్ని నరేందర్ మార్పిడి ఎలా చే